నీలగిరి వార్త
మన కోసం మన వార్త

## అమెరికా మరో దుందుడుకు చర్య వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

వాషింగ్టన్,ఆగస్ట్26నీలగిరి వార్త

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ విధానాలతో వలసదారుల్ని వణికిస్తున్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యా ఇంటర్వ్యూలను రద్దు చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కార్యక్రమం ప్రారంభమైందని, దానిలో భాగంగానే వీసా అపాయింట్‌మెంట్ల సర్దుమం దేని గురించి, అది ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై విదేశాంగ శాఖ పూర్తి వివరాలు వెల్లడించలేదు. అయితే.. యూఎస్ ప్రభుత్వ పథకాలపై ఆధారపడే అవకాశం ఉన్న దరఖాస్తుదారులను కాన్సులర్ అధికారులు వడపోసి, తొలగించేలా ఈ శిక్షణా కార్యక్రమం ఉండనున్నట్లు తెలుస్తోంది.

# కోదాడ వద్ద... ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం
- మృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...





సూర్యాపేట,ఆగస్ట్26నీలగిరి వార్త

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ...మిగతా 2 లో...

# నేపాల్‌లో జల విలయం...

## ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం
- నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన





## తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్...

- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
- ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

హైదరాబాద్హైదరాబాద్,ఆగస్ట్26నీలగిరి వార్త

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026–ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. ...మిగతా 2 లో...

## 'వందేమాతరం' పై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన

- రెండు చరణాలే పాడతామన్న సీఎం
- కాంగ్రెస్ నిర్ణయానికి కట్టు బడి ఉంటామని ప్రకటన
- స్వాతంత్ర్య దినోత్సవ

ప్రతి వర్గాన్ని గౌరవించడమే కాంగ్రెస్ సిద్ధాంతమని వ్యాఖ్యకర్ణాటకమాతరం' పూర్తి గేయాన్ని ఆలపిం చబోమని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నిర్ణయం మేరకు తొలి రెండు చరణాలు మాత్రమే పాడ తామని తెలిపారు. ఈ విష యంలో పార్టీ వైఖరికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.

# నిజామాబాద్‌లో ఘనంగా... మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి
గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

2 లో



నిజామాబాద్, ఆగస్టు 26 నీలగిరి వార్త

నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

## 22ఎను వెంటనే తొలగించాలి

- లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం
- భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ
- రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ
- బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్26నీలగిరి వార్త

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.




## కోదాడలో బస్సు ప్రమాదం..

### స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి
- హైదరాబాద్-విజయవాడ హైవేపై కంటైనర్‌ను ఢీకొట్టిన బస్సు
- ప్రమాదంలో ఐదుగురు మహిళలతో సహా ఆరుగురు మృతి
- హైదరాబాద్ నుంచి ఏలూరు వెళుతుండగా తెల్లవారుజామున ఘటన

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట వద్ద ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధా కరమని పేర్కొన్న ఆయన, ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు.మృతుల కుటుంబాలకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్ ట్రక్కును ఒక ప్రైవేటు బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సు సుమారు 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు వెళుతోంది. ఇనుప రాడ్ల లోడుతో ఉన్న కంటైనర్‌ను బస్సు వేగంగా ఢీకొట్టడంతో, ఆ రాడ్లు బస్సు ముందు భాగంలోకి చొచ్చుకువచ్చాయి. ఫలితంగా డ్రైవర్ క్యాబిన్‌తో పాటు ముందు వరుసలోని ప్రయాణికుల సీట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పలువురు ప్రయాణికులు బస్సులోనే ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోవడం విషాదం నింపింది.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

- భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ
- మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు
- సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి

హైదరాబాద్,ఆగస్ట్26(
నీలగిరి వార్త

కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు.

అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది.

...మిగతా 2 లో...



# దేవరకొండలో ఘనంగా తీజ్ సంబరాలు

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు

సంప్రదాయం మన బలం.. సంస్కృతి మన గుర్తింపు!

దేవరకొండ వీధుల్లో మార్మోగిన బంజారా తీజ్ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

రామ్ రామ్ బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ సంబరాలు బుధవారం అంబరాన్నంటాయి. గత తొమ్మిది రోజులుగా స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో బంజారా సంప్రదాయ పద్ధతిలో మొలకలు వేసి, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా ఆటలు, నృత్యాలు, గిరిజన జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా సాగిన వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. చివరి రోజు వేడుకల్లో చిన్నారులు, యువతులు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి మొలకలను తలపై ఎత్తుకొని నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మొలకలను ఎత్తుకొని పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా సంప్రదాయ నృత్యాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**మొలకలతో ముడిపడిన బంజారా**



**సంప్రదాయం**

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. తీజ్ పండుగలో భాగంగా గిరిజన యువతులు వివిధ విత్తనాలను వేసి, మొలకలు వచ్చే వరకు ప్రతిరోజూ నీరు పోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. తొమ్మిది రోజుల అనంతరం మొలకలు వచ్చిన తర్వాత వాటిని యువతులు తలపై ఎత్తుకొని సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లడం తీజ్ పండుగలో ప్రత్యేకమైన ఆచారమని వివరించారు. బంజారా ఆడపడుచుల భక్తి, యువత ఉత్సాహం, జానపద కళల సందడి, సంప్రదాయ వస్త్రధారణతో దేవరకొండలో తీజ్ వేడుకలు కనువిందు చేశాయి.

# డిండి ప్రాజెక్టుతోనే నల్గొండకు న్యాయం

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**గట్టుప్పల్, నీ దగ్గర వార్తా ప్రతినిధి, ఆగస్టు 26:**





డిండి ఎత్తిపోతల పథకాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేసి నల్గొండ జిల్లాకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. డిండి ప్రాజెక్టు విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు జిల్లాకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం నీటిలో నల్గొండ జిల్లాకు 0.50 టీఎంసీలు అందించాలనే లక్ష్యంతో డిండి పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఏదుల రిజర్వాయర్ నుంచి వట్టెం రిజర్వాయర్‌కు 437 మీటర్ల లెవెల్ నుంచి నీటిని తరలించే పనులు పూర్తయ్యాయని చెప్పారు. ?అయితే డిండి కాల్వకు 440 మీటర్ల లెవెల్ నుంచి నీటిని తీసుకునేలా నిర్ణయించడం వల్ల జిల్లాకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనివల్ల రావాల్సిన 6 వేల క్యూసెక్కుల నీటికి బదులు కేవలం 1,500 క్యూసెక్కులు మాత్రమే వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు తాగు, సాగునీరు అందించే లక్ష్యం దెబ్బతింటుందని తెలిపారు. వేల కోట్ల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టు లక్ష్యాలను నీరుగార్చడం సరికాదన్నారు. ఏదుల రిజర్వాయర్ వద్ద 437 మీటర్ల లెవెల్ నుంచే డిండి కాల్వకు నీటిని తరలించేలా సాంకేతిక మార్పులు చేయాలని కోరారు. జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నల్గొండకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో అమలు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముందుగా సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం.డి. రబ్బాని పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మూడు శోభన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, నాంపల్లి చంద్రమౌళి, చాపల మారయ్య, మండల కార్యదర్శులు ఏర్పుల యాదయ్య, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనంజయగౌడ్, కర్నాటి సుధాకర్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నీళ్లు ఇవ్వలేని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలి

తక్షణమే సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీళ్లు, ప్రజలకు తాగునీళ్లు విడుదల చేయాలి

రైతులకు సాగునీళ్లు ప్రజలకు తాగునీళ్లు ఇవ్వలేని చేతగాని రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

ఆంధ్ర సీఎం చంద్రబాబు కు ఊడిగం చేస్తూ 10 టీఎంసీల నీళ్లు దోచిపెడుతున్న రేవంత్ రెడ్డి

గాలి మోటార్ లో చెక్కర్లు కొట్టే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి భూమిని నమ్ముకుని సేద్యం చేసే రైతుల బాధలు ఏం తెలుస్తాయి

ఖమ్మం జిల్లాకు నీళ్లు, కోదాడ నియోజకవర్గ రైతులకు కన్నీళ్ల? ఇది ఎక్కడి న్యాయం

డెడ్ స్టోరేజ్‌లో కూడా రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది, బీఆర్ఎస్ ప్రభుత్వానిది.కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

రైతులతో కలిసి నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ నందు ఎండిపోయిన కాలువలో కూర్చొని నిరసన వ్యక్తం చేసి, ధర్నా నిర్వహించిన. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు 26**

మునగాల:నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సాగునీళ్లు విడుదల చేయలేని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కోదాడమాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు, బుధవారం మునగాల గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రధాన హెడ్ రెగ్యులేటరీ నందు సాగర్ ఆయకట్టు రైతాంగానికి సాగునీళ్ళ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ చర్యల్ని నిరసిస్తూ సాగు తాగు నీళ్ల ప్రవాహం లేకఎండిపోయిన కాలువలోకి దిగి పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక రైతులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ డ్యాంలో నీళ్లు ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా, సొంత జిల్లాకు అన్యాయం చేస్తూ చంద్రబాబు మెప్పు కోసం, తుమ్మల నాగేశ్వరరావును ప్రసన్నం చేసుకోవడానికి నల్లగొండ జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గత జూన్ నెలలో విడుదల చేసిన సాగర్ నీటిని మొత్తాన్ని ఖమ్మం జిల్లాకు పంపించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డిదేనని విమర్శించారు. ఒకవైపు నాగార్జునసాగర్‌కు గండికొట్టే విధంగా పైన పోతిరెడ్డిపాడు నుంచి ఆంధ్ర రాష్ట్రానికి 10 టీఎంసీల నీటిని తీసుకెళు ్తంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని

అన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌లలో తెలంగాణకు ఉన్న హక్కులను కేఆర్ఎంబీకి అప్పజెప్పి తెలంగాణ రైతాంగానికి, నల్లగొండ జిల్లా ప్రజానీకానికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో గవర్నర్ జోక్యం చేసుకుని ఆయనను బర్తరఫ్ చేయాలని



కోరారు. ఒకవైపు నీళ్లు లేక, వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో రైతులు గగ్గోలు పెడుతుంటే, యాగాల పేరుతో కాలక్షేపం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. రైతుల బోర్లు, బావులు ఎండిపోయి పంట పొలాలు నెర్రలు బారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా రైతులకు సాగునీళ్లు అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పక్క రాష్ట్ర ప్రభుత్వానికి పక్క జిల్లా మంత్రులకు ఊడిగం చేస్తున్నారని ఆయనమండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డెడ్ స్టోరేజ్‌లో కూడా తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇచ్చి నీటి ఎద్దడి లేకుండా చూడగలిగిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది. బొల్లం మల్లయ్య యాదవ్ కొనియాడారు. నాగార్జునసాగర్ నుంచి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని, నల్లగొండ జిల్లా రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన చేస్తున్న చౌకబారు రాజకీయాల వల్ల నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతమంతా దెబ్బతింటోందని, నీళ్లకు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి, నీటితో కళకళలాడే చెరువులు, జలాశయాలు ఈరోజు నెర్రలు బారుతున్నాయని తెలిపారు. దీనికి ఉత్తంకుమార్ రెడ్డి వైఫల్యం, అవగాహన రాహిత్యమే కారణమని ఆరోపించారు. కళ్లముందు నీళ్లు పోతున్నా నల్లగొండ జిల్లాకు ఇవ్వాల్సిన వాటా కూడా ఇవ్వకుండా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డికి ఆ శాఖలో మంత్రిగా కొనసాగడానికి నైతిక హక్కు లేదని అన్నారు. కావున వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కావున వెంటనే కోదాడ నియోజకవర్గ రైతులు పంట పొలాలను కాపాడుకోవడానికి, భూగర్భ జలాలు పెరగడానికి, ప్రజల దాహార్తిని తీర్చడానికి అధికారులు చొరవ తీసుకొని నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పిఎసిఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు వల్లపురెడ్డి రాంరెడ్డి, సర్పంచులు ఆరే సురేందర్ రెడ్డి, సుందరయ్య, చల్లా గురవయ్య, బుసి వెంకటేశ్వర్లు, కోళ్ల ఉపేందర్, నర్రా వెంకటరెడ్డి, దాసరాజు లక్ష్మణ్, ఎల్ పి రామయ్య, గడ్డం లింగయ్య, పుల్లారెడ్డి, రామకృష్ణ, ప్రదీప్, భీష్మారావ్, దొంగరి శ్రీను, సైదా కాపర్తి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరాల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖల ఎన్నిక

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 27**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది మద్దిరాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను బుధవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోడిశాల లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మద్దిరాల మండల ఇన్చార్జి బచ్చలకూర ప్రసాద్ మాదిగ కో ఇన్చార్జ్ బొడ్డు కుటుంబరావు మాదిగ హాజరై నూతన గ్రామ కమిటీల ఎన్నికలు వివిధ గ్రామాలలో నిర్వహించారు పోలుమల్ల గ్రామ కమిటీ అధ్యక్షులుగా (2) కొమ్ము వెంకన్న మాదిగ ఉపాధ్యక్షులు గా (2) పాల్వాయి వెంకన్న మాదిగ చిన్న నెమల గ్రామశాఖ అధ్యక్షులుగా (1) సుంచు మధు మాదిగ ఉపాధ్యక్షులుగా (2) చాగంటి గంగాధర్ మాదిగ ముకుందాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా (1) మీసాల కృష్ణ మాదిగ ఉపాధ్యక్షులుగా (2) మీసాల వెంకన్న మాదిగ కుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా (1) కుంటపల్లి అజయ్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులుగా (2) గోల్కొండ సైదులు మాదిగ రెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా (2)బరుపటి వెంకటేష్ మాదిగ ఉపాధ్యక్షులుగా (2) గంగాధర్ వంశి మాదిగ రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా సురేష్ మాదిగ అధ్యక్షులుగా కుమిర సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.





## కలప ధరల పెంపునకు టింబర్ డిపో ఓనర్ల నిర్ణయం

సెప్టెంబరు 1 నుంచి సామిల్, టింబర్ రేట్లు పెంపు

అధ్యక్షులు చెన్నమల్లు నరసింహాచారి..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 26**

?మునగాల:ముడిసరుకు లభ్యత కష్టంగా మారడం, కార్మికుల కూలీలు పెరగడంతో సామిల్ మరియు టింబర్ డిపో ఉత్పత్తుల ధరలను పెంచాలని నిర్ణయించినట్లు కోదాడ సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమల్లు నరసింహాచారి తెలిపారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో యజమానుల సమావేశం నిర్వహించారు. ?కలప దొరకకపోవడం, రవాణా మరియు కార్మికుల ఖర్చులు పెరగడంతో వ్యాపారం నిర్వహించడం భారం అవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సెప్టెంబర్ 1 నుంచి పెంచిన కొత్త ధరలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి వేణుగోపాల్, కోశాధికారి గొల్లపల్లి బాలకృష్ణ, పమ్మి ఉపేంద్రచారి, పమ్మి నాగ బ్రహ్మాచారి,లక్ష్మణరావు, ఇటికాల శివబ్రహ్మాచారి, భరత్ పటేల్, కొత్త శంకర్, అనంతరాములు, రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నేలమర్రి గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక సీడ్స్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణం ప్రారంభం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 26**

మునగాల:మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక సీడ్స్ ఒ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ నూతన దుకాణాన్ని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కాసర్ల కోటయ్య మాట్లాడుతూ, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో అందిస్తూ రైతుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కలపాటి సాయి,గ్రామ నాయకులులక్ష్మయ్య ,ఉపేందర్, కృష్ణ,వేణు,రైతులు,కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇట్టికాలవెంకయ్య మృతి బాధాకరం

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 26**



మునగాల: మునగాల మండల కేంద్రానికి చెందినఇటికాల వెంకయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ అన్నారు, బుధవారం మునగాల గ్రామానికి చెందిన ఇట్టికాల వెంకయ్య,దశదినకర్మకు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు కొమ్ము ఈదరావు, గుండు నాగేశ్వరావు,శ్రీను, జ్ఞానేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లా దుర్గం శిల్పకళా విగ్రహ సంపద మురికి కూపంలో

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గ చారిత్రక శిల్ప విగ్రహ సంపద మురికి కూపంలో దర్శనమిస్తుంది. దేవరకొండ ఖిల్లా దుర్గం చారిత్రక రాచరిక పరిపాలనకు దర్పణంగా కీర్తికెక్కిన ఖిల్లా దుర్గ శిల్పకళా సంపద దేవత విగ్రహాలు ఆనాటి యుద్ధం సమయంలో ఉపయోగించే ఫిరంగి నేడు ఓ ప్రభుత్వ కార్యాలయంలో చెత్తలో పడి దర్శనమిస్తుంది. బుధవారం పట్టణానికి చెందిన దేవరకొండ ఖిల్లా చరిత్రక ప్రేమికుడు పున్న శ్రీనివాసులు ఆ కార్యాలయంలోని విగ్రహాలను చూసి మనస్సు చెల్లించి మాట్లాడుతూ దొంగల బారి నుండి రక్షించడం కోసం ప్రభుత్వ కార్యాలయంలో భద్రపరిచినప్పటికీ ఆ విగ్రహాలు మూలన వేయడంతో మూత్ర విసర్జన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వీటితోపాటు యుద్ధానికి మూల ఆధారమైనటువంటి ఫిరంగి సైతం మూలన వేసి దాని రూపం కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి శిల్పకళా సంపద ఫిరంగిని జిల్లా పార్క్ లో ఏర్పాటు చేసి భద్రపరిచి చారిత్రక నేపథ్యాన్ని రాబోవు తరాలకు తెలియజేయాలని తెలిపారు.





## బాధిత కుటుంబానికి రూ.50 వేల సాయం

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 26:**

పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వాసం సిద్ధిరాములు మనుమడు వాసం శివ రెండు కాళ్లు పనిచేయక అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్థానికులు ఈ విషయాన్ని పద్మశ్రీ డాక్టర్ గజం గోవర్ధన్, సుజాత దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు బుధవారం శివ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజం సత్యనారాయణ, పగిడిమర్రి భావనాఋషి, గోలి సాంబయ్య, జెల్ల మార్కండేయ, గజం భద్రయ్య, ఐటిపాముల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం సభ్యుల ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ ఆగస్టు 25**

షాద్‌నగర్ విష్ణు సహస్రనామ పారాయణం సభ్యుల ఆధ్వర్యంలో నెహ్రూ కాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణం సభ్యులు,‚క్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం.

**నీలగిరి వార్త.**

ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వమితి గౌరవ అధ్యక్షులు చిర్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు



# నాలాలో పడి గల్లంతైన బాలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జులై 28 నాడు సాయంత్రం కురిసిన భారీ వాన ను కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ కు చెందిన బాలయ్య నాలా లో ప్రమాదవసాత్తు పడి కొట్టుకుపోయినా ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటి బాలయ్య ఆచూకీ కనుక్కోవడంలో అధికారులు విఫలమయ్యారు. కానీ ప్రభుత్వం తీసుకొనే చర్యలు వేగవంతశీగా లేవని ఆరోపించాడు. బాలయ్య సతీమణి పద్మ ను టిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పరామర్శించి 50 వేలు ఆర్థిక సాయం చేసి ఓదార్చారు. పద్మ మాట్లాడుతూ బాలయ్య ఎముకలైనా ఇప్పించమని చెప్పండి సార్ అని వేడుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గాంధీ ప్రభుత్వం తరపున ప్రామిస్ చేసిన బాలయ్య పిల్లలకు వెంటనే మున్సిపల్ లో ఉద్యోగాలు ఇచ్చి, పద్మ కు డబల్ బెడ్ రూమ్ కేటాయించి మరియు ప్రభుత్వం తరపున 50 లక్షలు రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అందరికి ఒకే విధమైన న్యాయం ఉండాలని పేదోడికి ఒక న్యాయం డబ్బున్న వారికి ఒక న్యాయం ఉండకూడదని అన్నారు. 2019 ఆగస్ట్ లో చందానగర్ డివిజన్ పీజేఆర్ రోడ్ లో శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి వయస్సు 35 సంవత్సరాలు పీజేఆర్ ఎన్ క్లైవ్ నాలా లో పడి చనిపోతే 1,50,000/- రూపాయలు ఆర్థిక సహాయం వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ తన సొంత నిధులతో శ్రీకాంత్ రెడ్డి ఫ్యామిలీ కి ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరిగిశీదని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున శ్రీకాంత్ రెడ్డి సతీమణి కి ఇప్పటి వరకు ఎటువంటి ఉద్యోగం కానీ న్యాయం కానీ జరగలేదనీ, ఇంకా ఎంత మంది కుటుంబాలని ఈ ప్రజాప్రతిని ధులు, అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజలని నాలా లకి బలి చేసి వారి కుటుంబాలను రోడ్ మీద కు తీసుకువస్తారా అని ప్రభత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికి అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బాలయ్య ను గాలింపు చర్యలు వేగవంతం చేసి బాలయ్య సతీమణి పద్మ కు న్యాయం



చేయాలని కోరారు. భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు నాలా ల చుట్టూ పటిష్టమైన కంచెలు ఏర్పాటు చేయాలనీ వాసిలి విజ్ఞప్తి చేసారు. అప్పుడు అయినా మనం అందరం ఇటువంటి అనర్ధాలు పునరావృతం కాకుండా ఉంటాయని తెలిపారు. పోయిన బాలయ్యను నేను తీసుకురాలేక పోవచ్చు కానీ నా వంతు ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ బాధితుడి భార్య పద్మ కు అందజేసి ఆమె కుటుంబ సభ్యులు ను ఓదార్చారు.

# "అన్నా.. నిన్ను ఇక ఎప్పటికీ చూడలేనా"

**అన్నను కోల్పోయి..**

**చివరిసారిగా రాఖీ కట్టిన చెల్లెలు**

**చివరి సారిగా రాఖీ పండుగ సందర్భంగా అన్న చేతికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకోవాల్సిన చెల్లెలు.**

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ ఆగస్టు 25**

రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ అన్నను కోల్పోయిన చెల్లెలు పూజిత కన్నీటి పర్యంతమైంది. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తన అన్న జమాల్పూర్ నవీన్ మృతదేహాన్ని చూసి తట్టుకోలేక విలపించింది. చిన్ననాటి నుంచి తనకు అండగా నిలిచిన అన్న ఇక లేదన్న నిజాన్ని జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరైంది. రాఖీ పండుగ సందర్భంగా అన్న చేతికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకోవాల్సిన చెల్లెలు.. అదే రాఖీని అన్న మృతదేహానికి కట్టాల్సిన దుస్థితి రావడంతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది. అన్నను చివరిసారిగా చూసేందుకు వచ్చిన పూజిత, కన్నీళ్లతో తన అన్న నవీన్ మృతదేహానికి రాఖీ కట్టింది. రాఖీ కడుతూ అన్నతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని బోరున విలపించింది. "అన్నా.. నిన్ను ఇక ఎప్పటికీ చూడలేనా" అన్నట్లుగా ఆమె రోదించిన తీరు అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగకు ముందు చోటుచేసుకున్న ఈ విషాద ఘటన చూసిన బంధువులు, స్థానికులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్**

**-మంథనిలో ఘనంగా వన మహోత్సవం**

**నీలగిరి వార్త:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మంథని జూనియర్ కళాశాల మైదానంలో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ మొక్కలు నాటుదాం--పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో ఘనంగా వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బి. స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## స్వామివారికి సేవలు చేయడం హర్షనీయం.

**రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు.**

**నీలగిరి వార్త**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి వద్ద సేవలు చేయడం హర్షనీయమని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సేవల చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమొంటోళ్లను శీను బాబు చేతిల మీదుగా అందజేశారు. శాలువాతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఎస్సై కొట్టే ప్రసాద్,డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, గాజుల శ్రీనివాస్, బొజ్జ సతీష్, తిమ్మరాజు గిరిజ లావణ్య సంతోష్, తాళ్ల భాగ్యలక్ష్మి నారాయణ, అనవేన శ్యామల సదయ్య, మల్యాల మల్లేష్, కుందారపు శంకర్, కొంతం శ్రీనివాస్, కల్వల సంతు, మల్యాల మల్లేష్, దండే ప్రదీప్, కీర్తి నర్సింగ్, బొజ్జ చంద్రయ్య, మల్యాల శీను, మెరుగు దుర్గయ్య, మనీషా, దుర్గమ్మ, నిర్మల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్,అంబిరి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్,కిషన్ రెడ్డి,పిలిశేఖర్, ఇనగంటి రామారావు, ఇనగంటి చిన్నారావు, సయ్యద్ ఇక్బాల్, పంజా సాయిరాం గౌడ్,మల్యాల మహేష్ గౌడ్, లల్లు, బోనాల పవన్ బిల్లా కృష్ణ జంగిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పేద ప్రజల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక భరోసాగా నిలుస్తోందని, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

కొవ్వూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన యలమర్తి లక్ష్మీ, యలమర్తి సత్యనారాయణ మూర్తి దంపతుల 21 రోజుల చిన్నారి తక్కువ బరువుతో, ముందుగానే జన్మించింది. అంతేకాకుండా ఊపిరితిత్తుల సమస్య, తీవ్రమైన ఇన్ఫెక్షన్, గుండెలో పుట్టుకతో ఉన్న లోపాలతో బాధపడుతూ రాజమహేంద్రవరంలోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య ఖర్చులు భరించలేక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును కలిసి సహాయం కోరారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్స నిమిత్తం రూ. 3,02,817/- మంజూరయ్యేలా చర్యలు తీసుకుని, ఎల్.ఓ.సి.పత్రాన్ని బుధవారం యలమర్తి సత్యనారాయణమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తక్షణమే స్పందించి సహకరించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బేతిన నారాయణతో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు.. పేదలకు పండ్లు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి వేడుకలు బుధవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ విహార్ సెంటర్‌లోని మదర్ థెరీసా విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న పేదలకు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. నిస్సహాయులకు, అనాథలకు, రోగులకు తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరీసాసేవలు విశ్వవ్యాప్తమని కొనియాడారు. రంగు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రేమను పంచుతూ దీనుల కన్నీళ్లు తుడిచిన రోగాల బారిన పడిన వారికి అనేక సేవలు చేశారని ఆమె అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు నాళం వీర వెంకట శ్రీనివాసరావు కాకి అనిల్ సూర్యకంకటాలరాంబాబు మట్టేప్రసాద్ ఎంబీఎస్ ప్రసాద్ మద్దుల సోమరాజుకొల్లేపర శ్రీనుకొత్తమాసు వాసునూలి శ్రీనివాస్‌కక్కిరాల సూరిబాబు . ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల నిరసన.. కమిషన్ పెంచి, స్మార్ట్ ఫోన్లు అందించాలని అధికారులకు వినతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు పట్టణ, రూరల్ మండలాల రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పి.మహాలక్ష్మికి, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఎం. దుర్గాప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎం. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు కొవ్వూరు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కిలో బియ్యానికి రూపాయి మాత్రమే కమిషన్ ఇస్తున్నారని, కరెంట్ మరియు రవాణా అద్దెలు పోను తమకు 5 వేల రూపాయలు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ప్రతి బియ్యం బస్తాను స్కానింగ్ చేయాలని కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని, అయితే అంతంత మాత్రమే జీవనం సాగించే తమ వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని తెలిపారు. ఈ నిమిత్తం ప్రభుత్వం తమకు స్మార్ట్ ఫోన్లు అందించాలని, కిలో బియ్యం కమిషన్‌ను రూపాయి నుండి మూడు రూపాయలకు పెంచి పని భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కొవ్వూరు మండల డీలర్స్ ఉపాధ్యక్షులు కంటిపూడి శ్రీనివాసరావు. సభ్యులు టీ శాంత కుమారి సంఘ గౌరవ అధ్యక్షులు కక్కిరాల సూరిబాబు సంఘ గౌరవ సలహాదారులు. ఉప్పల్ నెహ్రూ రంగనాయకులు బి వెంకటరావుగ మహిళా డీలర్లు ఈ కార్యక్రమంలో డీలర్స్ సభ్యులు పాల్గొన్నారు





# కొవ్వూరులో ఘనంగా 'సంస్కృత సప్తాహ' మహోత్సవాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు స్థానిక శ్రీ వాడ్రేవు జోగమ్మ వేద సంస్కృత కళాశాల, ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత అకాడమీ, న్యూఢిల్లీ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'సంస్కృత సప్తాహ మహోత్సవాలు' అత్యంత వైభవంగా జరిగాయి. మహామహోపాధ్యాయ డా. దోర్బల ప్రభాకరశర్మ అధ్యక్షత వహించిన ఈ వేడుకలకు డా. పి.టి.జి.వై. రంగాచార్యులు, తెలుగు-సంస్కృత అకాడమీ ప్రతినిధి బృందం, టి.ఎన్.వి. రమణమూర్తి, విశ్రాంత ప్రధానాచార్యులు చామర్తి రమాదేవి, మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ, సంస్కృత భాష భారతీయ సంస్కృతికి మూలస్తంభమని కొనియాడారు. ఆయుర్వేదం, గణితం, ఖగోళ శాస్త్రం, యోగ, వాస్తు శాస్త్రాల్లోని అమూల్యమైన విజ్ఞానం సంస్కృత భాషలోనే నిక్షిప్తమై ఉందని పేర్కొన్నారు. ఆధునిక యుగంలోనూ సంస్కృత అధ్యయనం ద్వారా నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం లభిస్తుందని, భావితరాలు ఈ భాష ద్వారా లభించే ఉన్నత విద్యా, పరిశోధనా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా సంస్కృత భాషా ప్రచారానికి, విద్యా వికాసానికి విశేష సేవలందించిన ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ప్రధానాచార్యులు జి.బి.వి. సుబ్రహ్మణ్యంను, సంస్కృతోపన్యాసకురాలు డా. ప్రభల



శ్రీవల్లిని నిర్వాహకులు మరియు అతిథులు ఘనంగా దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి సన్మానించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృత శ్లోక పఠనం, సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను ఎంతగానో అలరించాయి. పెద్ద సంఖ్యలో సంస్కృతభాషాభిమానులు, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్న ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

# ఘనంగా స్వామివారి జయంతి ఉత్సవాలు.





## 108 కళాశాలతో పూజా కార్యక్రమం.

**నీలగిరి వార్త .**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజు 108 కళాశాలతో పూజా కార్యక్రమం హోమం యజ్ఞం వేద పండితుల మంచోక్షాల మధ్య నిర్వహించారు. చివరి రోజు ఐదు గంటలకు సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం పూర్తి చేశారు. 9 గంటలకు జయంతి సందర్భంగా అష్టోత్తర శతఘటభిషేకాన్ని నిర్వహించి 108 కలశములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి ఆదివారం వారి భక్తులచే సమర్పించబడిన రజత కవచధారణ స్వామివారికి తొలగించారు. అలాగే స్వామి వారి వద్ద నాలుగో రోజు మాదాసు రవీందర్ సుజాత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని భూపాలపల్లి గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు దంపతులు దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఆలయ ఈవో కాంతరెడ్డి డైరెక్టర్లు తీగల రాజయ్య పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, గాజుల శ్రీనివాస్, తిమ్మరాజు గిరిజ సంతోష్ , చాట్ల రాయమల్లు కుందారపు శంకర్ తాళ్ల భాగ్యలక్ష్మి అనవేన శ్యామల సదయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీపీ కోలేటి మారుతి దంపతులు కోలేటి అంజన్న దంపతులు తోపాటు పిల్లి శేఖర్ రెబల్ రాజు తదితరులు పాల్గొన్నారు. చివరి రోజు భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. స్వామివారి వద్ద ఎస్సై కొట్టు ప్రసాద ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# కరీంనగర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు





## ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి సునీల్ రావు భారీ అన్నదాన కార్యక్రమం

**నీలగిరి వార్త**

కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, గోదాంగడ్డ ప్రాంతాలలో మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. జైబూన్ యూత్ క్లబ్ ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైబూన్ యూత్ క్లబ్ సభ్యులు హమీద్, అబ్దుల్ సువాన్, తాహెర్, అయాన్, అజ్జు, అక్తర్, సమీర్ అలాగే ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు వసీంఅక్రమ్, ఇమ్రాన్, అస్లాం, ఉస్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ జిలాని, సాజిద్, సలీం, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# "సే నో టు డ్రగ్స్" నినాదంతో బిఎస్ఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగష్టు 26:**

మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువత, విద్యార్థులను చైతన్యపరిచి వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నష్టాలను వివరించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సిపి సునీల్ దత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ సంబంధాలు, వ్యక్తిత్వం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు వివిధ కోచింగ్ సెంటర్స్ లో యువతీ యువకులకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**-"డ్రగ్స్ కాదు... విద్య కావాలి: డ్రగ్స్ కాదు... మంచి భవిష్యత్తు కావాలి"**

అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు,




క్యాంపస్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థి సంఘాలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని బిఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేసింది. "డ్రగ్స్‌కు నో చెప్పండి: విద్యకు, ఆరోగ్యానికి, జీవితానికి అవును ఎస్ అని చెప్పండి" అని బిఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో (బి ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల అజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దల నాగరాజు, జిల్లా మహిళా కన్వీనర్ మరికంటి స్పందన, కో-కన్వీనర్ మడప ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జి. గోపి, సిహెచ్.కిషోర్, కోలా సతీష్ తదితరులున్నారు.

# మహిళా సంఘాలే మాదకద్రవ్య రహిత సమాజానికి 'సంఘమిత్రలు'





**మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి మహిళ భాగస్వామి కావాలి.**

**112కు సమాచారం ఇవ్వండి యువత భవిష్యత్తును కాపాడండి.**

**వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత.**

**జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ తన కుటుంబంతో పాటు గ్రామాలను, పట్టణాలను కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే "సంఘమిత్ర"గా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు "సంఘమిత్ర -- మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు"ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాయని, గర్భిణీలకు పోషకాహారం అందించడం నుంచి చిన్నారులకు మధ్యాహ్న భోజనం, అక్షరాస్యత, కుటుంబ సంక్షేమం, సామాజిక ఆడిట్ వంటి అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పనిచేస్తున్నారన్నారు. జనగామ జిల్లాలో మహిళల చైతన్యం ప్రత్యేకమని పేర్కొంటూ, ఆ చైతన్యాన్ని సమాజ భద్రత కోసం వినియోగించాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 26 లక్షల జనాభాకు కేవలం 3 వేల మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని, అందువల్ల మహిళా సంఘాల సహకారం అత్యంత అవసరమని వివరించారు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ వ్యసనం అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ఇప్పుడే సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారిని కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి మహిళా సంఘం బాధ్యత అని స్పష్టం చేశారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావం వెంటనే కనిపించకపోయినా కొంతకాలానికి మెదడు, నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్తులుగా చూడడం సరికాదని, వారికి చికిత్స అందించి, తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాలు సామాజిక మార్పుకు బలమైన వేదికలుగా ఉన్నాయని, పోలీస్ శాఖలో ఉన్న పరిమిత సిబ్బందితో పోలిస్తే మహిళా సంఘాల ద్వారా లక్షలాది మందికి అవగాహన కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళా సంఘ సమావేశంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై తప్పనిసరిగా చర్చించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైనట్లు తెలిసినా, గంజాయి విక్రయాలు, రవాణా (లేదా) వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు అవసరమైతే బహుమతులు కూడా అందజేస్తామని వెల్లడించారు. పాఠశాల నిర్వహణ కమిటీల్లో ఉన్న మహిళా సభ్యులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి (లేదా) ఇతర తరగతుల విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు రాకపోవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, అనుమానాస్పదంగా ప్రవర్తించడం వంటి అంశాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సంఘమిత్ర కార్యక్రమం ఒకరోజు కార్యక్రమంతో ముగిసేది కాదని, ఇకపై మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సమావేశాల్లో పోలీసు అధికారులు క్రమం తప్పకుండా పాల్గొని, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు మహిళా సంఘాలే ప్రధాన శక్తిగా నిలవాలన్నారు. జిల్లాలో సుమారు 1.25 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరి ద్వారా ప్రతి ఇంటికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లవచ్చని చెప్పారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాల్లో గృహ హింస, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ మహిళా సంఘాలు, సంఘ సమాఖ్యలు, ాలనీ సమావేశాల్లో చర్చించి, యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా మహిళా సంఘాలు రాష్ట్రంలోనే అత్యంత చైతన్యవంతమైన సంఘాలుగా గుర్తింపు పొందాయన్నారు. డ్రగ్స్ మొదట సరదాగా ప్రారంభమై చివరకు ప్రాణాంతక వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు, ఆలస్యంగా ఇంటికి రావడం, రాత్రిళ్లు మేల్కొని ఉండడం, కొత్త స్నేహాలు, చేతులపై ఇంజెక్షన్ గుర్తులు, పెదాలు నల్లబడటం వంటి లక్షణాలను గమనించాలని సూచించారు. సమస్యను దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు (లేదా) డీ-అడిక్షన్ కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని కోరారు .మాదకద్రవ్యాల నియంత్రణకు అమలులో ఉన్న ఎన్‌డీపీఎస్ చట్టం--1985 ప్రకారం గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం, దాచిపెట్టడం వంటి నేరాలకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు ఉంటాయని వివరించారు. డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సదస్సులో సైకాలజిస్ట్ డా. విజయక్రాంతి మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, చికిత్స, పునరావాసంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు, పోలీస్ జాగృతి కళా బృందం సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికల రూపంలో హృద్యంగా ప్రదర్శించి సందేశాన్ని అందించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై వారందరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, ఏపీడీ నూరుద్దీన్, ఇన్స్ స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు, జానకీరాం రెడ్డి సతీష్, చాకలి ఐలమ్మ సమాఖ్య నాయకురాలు మమత, ఇతర పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో.

## శ్రీ భూ నీల సమేత వెంకటేశ్వర స్వామి చిన్నదానోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జై శ్రీమన్నారాయణశ్రావణమాసం శ్రవణా నక్షత్రం సందర్భంగాబాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి వారిచిన్న రథోత్సవం దేవాలయం చుట్టూ భక్తుల గోవింద నామస్మరణతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.



# మిలాద్ ఉన్ నబి సందర్భంగా అన్నదానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ ఈద్గా లో మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబి సందర్భంగా తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎంగేజ్ జబ్బర్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎంగేజ్ జబ్బర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మిలాద్ ఉన్ నబి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహమ్మద్ ప్రవక్త అందరిని చల్లగా చూడాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. వచ్చే ఏడాది మరింత గొప్పగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి పేద ప్రజలకు సేవ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, హసన్ అలీ బేగ్, దస్తగీర్, మాషిక్, రఫిక్, షర్ఫుద్దీన్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్అధికారులు,సిబ్బందిని అభినందించిన సీపీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ పేరు హాస్టల్ యజమానులను మోసం చేస్తూ లక్షల్లో సొమ్మును కాజేసిన నిందితుడుని పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ శివ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు కానిస్టేబుళ్ళు కిరణ్ కుమార్,రమణకుమార్, రవి, మహిళా కానిస్టేబుల్ కారుణ్య, హోం గార్డ్ రవిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ సీపీ కార్యాలయంలో అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత హన్మకొండ కొండ ఏసీపీ నర్సింహారావు పాల్గొన్నారు.



# ఓరుగల్లులో ప్రఖ్యాత కాంచీపురం సిబిఆర్ సిల్క్స షోరూం ప్రారంభోత్సవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రఖ్యాత కాంచీపురం సిబిఆర్ సిల్క్స షోరూంను వరంగల్ నగరంలోని స్టేషన్ రోడ్డు లో బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తోపాటు కాంచీపురం అధినేత సి.భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని వస్త్రాలయము ప్రారంభించారు. ఈ సందర్భంగా వస్త్రాలయ అధినేత భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరి కోసం కొత్త కొత్త డిజైన్లతో అద్భుతమైన కలెక్షన్లతో అద్భుతమైన ఆఫర్లతో కాంచీపురం సిబిఆర్ సిల్క్స సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమైన ఆఫర్లను ఆయన వివరించారు 5000 షాపింగ్ చేస్తే ఏకంగా ఐదు చీరలు, బ్రైడల్ కలెక్షన్ పై ఏకంగా 30 శాతం వరకు బారీ డిస్కొంట్ ,ప్రతి 15వేల రూపాయల షాపింగ్ పై ఐదు గ్రాములు వెండి నాణెం ఉచితం, ప్రతి 1500 షాపింగ్ పై హ్యాండ్ బ్యాగ్ ఉచితం, వస్త్రాలయ యజమాన్యం ఆఫర్ వివరాలను తెలియజేశారు.





### శ్రీ గోవిందరాజుల గుట్ట దేవాలయ ప్రాంగణంలో.

# ఐదు రోజుల సుందరకాండ పారాయణ దీక్ష.

**ఉ.వే.పండితులు. శ్రీగట్టు అరుంధతి రంగాచార్య వారి ప్రవచనాలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం స్థానిక గోవింద రాజులగుట్ట ప్రాంగనము క్షేత్ర పాలక శ్రీ అభయాంజనేయ దేవాలయంలో గుట్ట అర్చకస్వాములు చాత్తాద శ్రీవైష్ణవ సంగం అధ్యక్షులు తిరుణగరి చందర్ కార్యవర్గం ఆధ్వర్యంలో శ్రీ సుందరాకాండ పారాణము చాతుర్మాస్య దీక్షలో భాగంగా మన అదృష్ట బాగ్యం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో ఉ. వే. పండితులు శ్రీ గట్టు.అరుంధతి రంగాచార్యులు వారి పారాయన అనుగ్రహ భాషనములు ఐదు రోజులకి 28 ఆగష్టు శుక్రవారం పౌర్ణమి నుండి ఒకటి సెప్టెంబర్ మంగళవారం రోజు ఐదు రోజులు ఒక పారాయణము 68 సర్గలు ఒక ఆవృతి చొప్పున 12 ఆవృత్తులు రెండు మాసాలు ఏకదీక్షతో ఉండి ఆంజనేస్వామి వైభవం సీతా సందర్శనం, త్రిజట స్వప్నము, చూడామని ప్రధానము,లాకాదహనం, సుందరకాండ పూర్తిగా ఐదు రోజులు ప్రవచనాలు మన ఉమ్మడి వరంగల్ ప్రజలకి ఆధ్యాత్మిక దారి లో తరించాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమం దిగ్విజయం చెయ్యాలని పౌర్ణమి 28 శుక్రవారం రాత్రి శ్రీగోవిందరాజుల గిరిప్రదక్షిణ విష్ణు పారాయణముతో ప్రారంభమవుతుంది, కావున ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో రావాలని అర్చక స్వాములు అధ్యక్షులు తిరుణగరి చందర్ వారి కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో గుట్ట అర్చకులు. వరయోగుల. వేణుమాధవ్,అరుణ్ స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్,కృష్ణమూర్తి, ప్రసాద్ స్వామి, జగన్నాధానం. వేణుస్వామి, కిరణ్ స్వామి, కుర్మాచలం.కృష్ణ గోవిందు, దాస్యం.నరాయణస్వామి, రవి కుమార్, రంగనాధస్వామి తదితరులు పాల్గొని తీర్మాణం చేశారు.



# హనుమకొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎన్నికల్లో.

**అధ్యక్షులుగా లింగేశ్వర్ గుప్త ఘనవిజయం.**

**అభినందించిన ఎక్షైజ్ డిప్యూటీ కమిషనర్ దత్త రాజు గౌడ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ హనుమకొండ జిల్లా యూనియన్ ఎన్నికలలో అధ్యక్షులుగా కొమురవెల్లి లింగేశ్వర్ గుప్తా 54 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన సందర్భంగా బుధవారం నూతన అధ్యక్షుడు కె.లింగేశ్వర్ తో పాటు యూనియన్ సభ్యులకు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దత్త రాజ్ గౌడ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హనుమకొండ జిల్లా యూనియన్ అధ్యక్షులుగా కె.లింగేశ్వర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా టి.సత్యనారాయణ, కోశాధికారిగా టి.సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె.ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ గా ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా పి.గౌతమి, పబ్లిసిటీ సెక్రెటరీగా ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.రమేష్ బాబు, జి.స్వర్ణలత (ఉమెన్) ఎన్నికయ్యారు.



# చిన్నారి ప్రసన్న లక్ష్మి నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న.

# ఆశీర్వాదిచిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, కందుల శ్రీనివాస్ గౌడ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మీడియా పాత్రికేయ మిత్రులు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు బండారి సుమంత్ - సరిత దంపతుల కూతురు ప్రసన్నలక్ష్మి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, సీనియర్ పాత్రికేయులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కందుల శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని చిన్నారి ప్రసన్న లక్ష్మి ని నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.



# కులగణన అంశంపై ఓబీసీల హక్కుల కోసం గళమెత్తిన ఖర్గే రాహుల్ గాంధీలకు అభినందనలు .

**టిజిఎస్ రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశంలో కులగణనను శాస్త్రీయంగా సమగ్రంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ ద్వారా స్పష్టంగా తెలియజేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అభినందించారు.ప్రస్తుత కులగణన విధానంలో వెనుకబడిన వర్గాలు (రాదీజ) అనే పదాన్నే చేర్చకపోవడం ఆందోళనకరమైన అంశమని దీనివల్ల దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కచ్చితంగా తెలుసుకునే అవకాశం దెబ్బతినే ప్రమాదం ఉందని ఖర్గే రాహుల్ గాంధీ ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారన్నారుఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు ఉపకులాలు భాషాపరమైన పేర్లు ఉండే అవకాశం ఉన్నందున ఓపెన్ ఎండెడ్ విధానానికి బదులుగా కులాల ప్రామాణిక జాబితాను రూపొందించి డ్రాప్‌డౌన్ విధానంలో వివరాలు సేకరించాలని వారు సూచించడం స్వాగతించదగిన విషయమని రాజేష్ ఖన్నా గంగపుత్ర పేర్కొన్నారుఓబీసీ వర్గాల సామాజిక ఆర్థిక విద్యా పరిస్థితులను అర్థం చేసుకోవడానికి కచ్చితమైన జనాభా గణాంకాలు ఎంతో అవసరం సామాజిక న్యాయం విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు సంక్షేమ పథకాల రూపకల్పనకు సరైన కులగణన కీలకం ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో బలంగా ప్రస్తావించిన మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీలకు తెలంగాణ గంగపుత్ర సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం అని రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారుతెలంగాణ బీహార్ కుల సర్వేలలో అనుసరించిన విధానాలను పరిగణనలోకి తీసుకుని అన్ని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా సమగ్రంగా కులగణన నిర్వహించాలని ఆయన కేంద్ర



ప్రభుత్వాన్ని కోరారు

# 22ఏ జాబితాపై భగ్గుమన్న నిరసన

**- పట్టా భూములను ఎలా నిషేధిత జాబితాలో చేరుస్తారు?**

**- ప్రజల ఆస్తుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్‌పల్లి: ఏళ్ల తరబడి ప్రజలు పట్టా భూముల్లో నివసిస్తున్నప్పటికీ వాటిని 22ఏ జాబితాలో చేర్చడంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిరసన నిరసన కార్యక్రమం వ్యక్తం అవుతుంది. కెపిహెచ్బి డివిజన్‌లోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 22ఏ భూముల సమస్యపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్టబద్ధమైన ఆధారాలు, పట్టా పత్రాలు కలిగి ఉన్న భూములను 22ఏ జాబితా లో చేర్చడం సమంజసం కాదన్నారు. ప్రజల ఆస్తుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**అవసరమైతే ఆమరణ దీక్ష**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వం 22ఏ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**ప్రభుత్వం గుదిబండ కాకూడదు**

లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి తప్ప గుదిబండగా మారకూడదన్నారు. అన్ని ఆధారాలు ఉన్న భూములను ఏ ప్రాతిపదికన 22ఏ జాబితాలో చేర్చారని ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. అధికారులు కూడా సమస్యను పట్టించుకోకపోవడం



విచారకరమన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజల పక్షాన పోరాడతామని తెలిపారు.

**అభివృద్ధిపై దృష్టి ఎక్కడ?**

మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాగునీరు, విద్యుత్, రహదారులు, పార్కులు, ప్రజా రవాణా, మౌలిక వసతులు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా భూములపై దృష్టి సారిస్తోందని విమర్శించారు. 22ఏ భూముల సమస్యపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని పునఃపరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు తదితరులు, శేరిలింగంపల్లి నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ ర్యాలీ

నీలగిరి వార్త

కరీంనగర్‌లో మార్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో అజీమ్-ఓ- షాన్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ముంబై స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నాకా చౌరస్తా, మొహమ్మదీ మసీదు, సివిల్ హాస్పిటల్ రోడ్ మీదుగా సవారణ్ మసీదు వరకు కొనసాగింది. అనంతరం జోహర్ నమాజ్ తర్వాత గీతా భవన్ చౌరస్తా, బస్ స్టాండ్, అస్లాం మసీదు మీదుగా కరీముల్లా షా సాహెబ్ దర్గా వద్ద ముగిసింది. ర్యాలీలో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. మోసిన్, సిటీ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అహ్మద్ అలీ, అర్షద్ అలీ, కమిటీ బాధ్యులు హాజీ ఖాన్, హబీబుద్దీన్, హాజీ అబ్దుల్ రెహ్మాన్, జమీల్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రా, పోలీస్ కమిషనర్ ఘౌస్ ఆలమ్, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. అంజన్ కుమార్ తదితరులు ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, ప్రేమ, సోదరభావ మార్గంలో ప్రజలు నడవాలని పిలుపునిచ్చారు. వేలాది మంది పాల్గొన్న ఈ ర్యాలీ శాంతి, సోదరభావం సందేశాన్ని చాటింది.





# బద్దిపల్లిలో 9 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

నీలగిరి వార్త

తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా 9 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిశాల రాజేందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడూరు శ్రీనివాస్ గౌడ్ కృషితో ఈ మంజూర్లు లభించాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఉప్య, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి రాజకుమార్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తాండ్ర తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వివాహ వార్షికోత్సవ వేడుకలు.

నీలగిరి వార్త

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హన్మకొండ కనకదుర్గా కాలనీలోని ఎంపీ నివాసంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎంపీ గారికి పుష్ప గుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కొత్తపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

నీలగిరి వార్త )

కొత్తపల్లి హవేలీ: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 17, 18వ డివిజన్లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా ఐదు ఇళ్లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం సత్యనారాయణ గౌడ్, డీసీసీ అర్బన్ జనరల్ సెక్రటరీ చిలుక హనుమంత రెడ్డి బుధవారం ప్రారంభించారు. కొత్తపల్లి హవేలీలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులైన నేరెళ్ల సత్యం, నేరెళ్ల మునిందర్, దూస శంకరయ్య, గౌరిశెట్టి నాగరాజు, బండారి లక్ష్మణ్ తదితరుల ఇళ్లను ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం సత్యనారాయణ గౌడ్, చిలుక హనుమంత రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటికల. సాకారమవుతోందన్నారు. కొత్తపల్లి ప్రాంతంలో సుమారు 120 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ దశలో ఉండగా, ఇప్పటికే 20కి పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకున్నారని తెలిపారు. నిరుపేదల కళ్లలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిజమైన సంతోషాన్ని చూస్తున్నామని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాబోయే రెండో దశలో కరీంనగర్ నియోజకవర్గానికి మరో 2,500 కొత్త ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ దశలో కొత్తపల్లి 17, 18వ డివిజన్లకు కూడా మరిన్నిఇళ్లు.మంజూరయ్యేలా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, డీసీసీ సెక్రటరీ గున్నాల రమేష్, కొత్తపల్లి ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, సీనియర్ నాయకులు తుమ్మ ప్రతాప్ రెడ్డి, సంఘం మునిందర్, వికాస్ అహ్మద్ ఖాన్, భూస వీరేశం, చింతల శ్రీనివాస్ రెడ్డి, కుతాటి శ్రీనివాస్, పొన్నం భూమయ్య గౌడ్, గోనె పవన్ తదితరులు పాల్గొన్నారు.



# శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

నీలగిరి వార్త

. కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోదాడలో ఘోర రోడ్డు ప్రమాదం

## దొరకుంట గ్రామ సమీపంలో ఘోర బస్సు ప్రమాదం-

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్.

నీలగిరి వార్త




కోదాడ మండలం దొరకుంట గ్రామ సమీపంలో ఈరోజు జరిగిన ఘోర బస్సు రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిసి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను స్వయంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్యం, అత్యవసర చికిత్స అందించాలని సూచించారు. తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్యశాలలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యులను కోరారు. క్షతగాత్రుల చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన ఎంతో విషాదకరమని, ప్రమాదంలో గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ఆకాంక్షించారు.

# మీలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నీలగిరి వార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం 47వ వార్డులో ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర మీలాద్-ఉన్-నబీ పర్వదిన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముస్లిం సోదరులకు మీలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు... ప్రవక్త మహమ్మద్ గారి బోధనలు మానవాళికి శాంతి, సోదరభావం, ప్రేమ, కరుణ, ఐక్యత వంటి గొప్ప విలువలను అందించాయని పేర్కొన్నారు.... మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో కలిసి మెలిసి జీవించేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు... ప్రజలందరి సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం నిర్వహించిన మిఠాయి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఏపీపి.

నీలగిరి వార్త

ఆగస్టు 26. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీఆది వరాహస్వామిని దర్శించుకున్న మంథని కోర్టు ఏపీపీ మంథని కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్థ కుమార్- హాసిని దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం ఏపీపీకి దేవుని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ఎస్ ఐ ప్రసాద్ , డైరెక్టర్లు తీగల రాజయ్య, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్,పాల్గొన్నారు.



# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు రేపు మహాధర్నా

## టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఐడీఓసీ ధర్నా చౌక్‌లో ఆందోళన

నీలగిరి వార్త

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీఈజేఏసీ నాయకులు తెలిపారు. ఆగస్టు 27న ఉదయం 10 గంటలకు ఐడీఓసీ ధర్నా చౌక్‌లో నిర్వహించే ఈ మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని టీజీఈజేఏసీ డిమాండ్ చేస్తోంది. అదేవిధంగా ఉద్యోగులకు రావాల్సిన సుమారు రూ. 2,000 కోట్ల పెండింగ్ బిల్లులను ప్రతి నెలా విడుదల చేయాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమ్ N.E.H.S.ను పటిష్టంగా అమలు చేయాలని కోరుతోంది. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ మహాధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై తక్షణమే స్పందించి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.




# విదేశీయుడి ఆత్మహత్యా యత్నం

## కాపాడిని సైఫాబాద్ పోలీసులు

నీలగిరి వార్త

హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఓ విదేశీయుడిని సైఫాబాద్ పోలీసులు రక్షించారు. సచివాలయం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న సైఫాబాద్ పోలీసులు.. గమనించి తాడు సాయంతో విదేశీయుడిని రక్షించారు. ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి టోలిచౌకి పారామౌంట్ కాలనీలో నివాసం ఉంటున్న సుడాన్ దేశానికి చెందిన నాజర్ ఆడమ్ బడా వేగా (25) గుర్తించారు. విచారణ నిమిత్తం లేక్ పోలీసులకు అప్పగించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై లేక్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

## -మంథనిలో ఘనంగా వన మహోత్సవం

నీలగిరి వార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మంథని జూనియర్ కళాశాల మైదానంలో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ మొక్కలు నాటుదాం--పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో ఘనంగా వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బి. స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# స్వామివారికి సేవలు చేయడం హర్షనీయం.

## రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు.

నీలగిరి వార్త .



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి వద్ద సేవలు చేయడం హర్షనీయమని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సేవల చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమొంటోల్లను శీను బాబు చేతిల మీదుగా అందజేశారు. శాలువాతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఎస్సై కొట్టే ప్రసాద్,డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, గాజుల శ్రీనివాస్, బొజ్జ సతీష్, తిమ్మరాజు గిరిజ లావణ్య సంతోష్, తాళ్ల భాగ్యలక్ష్మి నారాయణ, అనవేన శ్యామల సదయ్య, మల్యాల మల్లేష్, కుందారపు శంకర్, కొంతం శ్రీనివాస్, కల్వల సంతు, మల్యాల మల్లేష్, దండే ప్రదీప్, కీర్తి నర్సింగ్, బొజ్జ చంద్రయ్య, మల్యాల శీను, మెరుగు దుర్గయ్య, మనీషా, దుర్గమ్మ, నిర్మల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్,అంబిరి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్,కిషన్ రెడ్డి,పిలిశేఖర్, ఇనగంటి రామారావు, ఇనగంటి చిన్నారావు, సయ్యద్ ఇక్బాల్, పంజా సాయిరాం గౌడ్,మల్యాల మహేష్ గౌడ్, లల్లు, బోనాల పవన్ బిల్లా కృష్ణ జంగిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం.

నీలగిరి వార్త

ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిద్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు



# పచ్చదనం కోసం మన అడుగు.. భవిష్యత్ తరాల కోసం మన బాధ్యత

**వనమహోత్సవంలో స్వయంగా మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు."మొక్క నాటడం మాత్రమే కాదు.. దానిని సంరక్షించడం కూడా మన బాధ్యత" అని ఎస్పీ పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తే పచ్చని కామారెడ్డిని నిర్మించవచ్చని ఎస్పీ తెలిపారు. మొక్కలను సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కే. నర్సింహారెడ్డి, ఏఆర్ డీఎస్పీ ఉదయభాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్, కృష్ణ, ఆర్ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐక్యత చాటిన గౌడ సమాజం నూతన నాయకత్వానికి పట్టం

**ఎల్లారెడ్డి మండల గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

**ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు సాయ గౌడ్ అధ్యక్షతన నూతన మండల గౌడ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గౌడ సంఘ సభ్యులు, గౌడ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ ఎన్నికకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. సభ్యులందరి ఏకాభిప్రాయంతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది.

**నూతన కమిటీ వివరాలు**

అధ్యక్షుడిగా --- ప్రశాంత్ గౌడ్
ఉపాధ్యక్షుడిగా --- రఘువీర్ గౌడ్
ముఖ్య కార్యదర్శిగా --- ఉష గౌడ్
సహాయక కార్యదర్శిగా --- నారా గౌడ్
ముఖ్య సలహాదారుడిగా --- జగన్ గౌడ్

ఎన్నికయ్యారు.ఎన్నికైన నూతన కమిటీ మూడు సంవత్సరాల కాలపరిమితి తో కొనసాగనుంది. గౌడ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, సమాజ సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గౌడ సంఘ ప్రతినిధులు, సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో గౌడ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్, జీవన్ గౌడ్, సాయిబాబా గౌడ్, ఈశ్వర్ గౌడ్, కషా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, బాలరాజు గౌడ్తో పాటు ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గౌడ సంఘ నాయకులు, ప్రతినిధులు, సభ్యులు మరియు గౌడ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గౌడ సమాజ ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నూతన కమిటీ ముందుకు సాగాలని సభ్యులు ఆకాంక్షించారు.



# కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను నిర్మించాలి.

**కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయలను కల్పించాలి**

**రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి.**

**ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ ఆధ్వర్యంలోజూనియర్ కళాశాలలో నిరసన**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అదనపు గదులు నిర్మించాలని కళాశాల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో 8 కోర్సులలో 1000 పైగా విద్యార్థులు చదువుతున్నారు, కానీ విద్యార్థులకు అనుగుణంగా ఉండాల్సిన గదులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెట్ల కింద క్లాస్ రూమ్ బయట కూర్చుని చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కొక్క తరగతి గదిలో రెండు మూడు కోర్సులు విద్యార్థులు కూర్చోవడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన టాయిలెట్లు, బాత్రూంలు డెస్కులు లేవు అన్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు ఇతర క్రిమి కీటకాలు రావడం జరుగుతుంది.స్థానిక ఎమ్మెల్యే ఎలక్షన్ లో గెలిస్తే ప్రతి మండలానికి ఒక్క మోడల్ పాఠశాలను నిర్మిస్తాను అని చెప్పడం జరిగింది. కానీ మోడల్ పాఠశాలను దేవుడేరుగు జిల్లా కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు వెళ్లి వారి సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించి విద్యార్థులకు అనుగుణంగా వెంటనే నూతన గదులను నిర్మాణం చేపట్టాలన్నారు.ప్రహరీ గోడను నిర్మించాలన్నారు. కళాశాల అభివృద్ధి కోసం అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కన్వీనర్ జీవియం విట్ఠల్ ,జిల్లా నాయకులు బుల్లెట్, అర్బాస్, మణికంఠ,సాయినాథ్, అనిల్, రాజు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్సెటీలో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గల కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్సిటీ నందు పలు ఉచిత శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్ తెలిపారు. ఉచిత కోర్సులైన సీసీటీవీ కెమెరా అమరిక రెండవ బ్యాచ్ 13 రోజులు, వికలాంగుల కొరకు వ్యాపార ఏర్పాటు ఇడిపి 11రోజులు, నిరుద్యోగ యువతి యువకులకు వ్యాపార ఏర్పాటు ఇడిపి 6రోజులు వంటి మూడు కోర్సులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు కొరకు పదవ తరగతి ఉత్తీర్ణత, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, 5 ఫోటోలతో నసురుల్లాబాద్ లో



# కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్, రైల్వే టాస్క్?ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. దీంట్లో భాగంగా ఎండు గంజాయి పట్టుబడింది.సంబల్‌పూర్ నుంచి నాందేడ్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి రవాణా జరుగుతోందన్న పక్కా సమాచారంతో అధికారులు స్టేషన్‌లో నిఘా పెట్టారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. తనిఖీలో బ్యాగులో 2 కిలోల చొప్పున నాలుగు ప్యాకెట్లు, మరో కిలో ప్యాకెట్ కలిపి మొత్తం 9 కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయని అధికారులు తెలిపారు. పట్టుబడిన నిందితుడిని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కిషన్ పటేల్‌గా గుర్తించారు.తన స్నేహితుడికి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నానని నిందితుడు చెబుతున్నప్పటికీ, విక్రయించేందుకే తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో ఆర్పీఎఫ్ ఎస్సై జి. వెంకటేశ్వర్లు, ఏఎస్సై పి. రవీంద్రబాబు, సిబ్బంది బయ్యాలు, బాలా సాహెబ్, చంద్రశేఖర్, మీనాక్షి, శివాని, ఎక్సైజ్ ట్రైనీ ఎస్సైలు శ్రీనివాస్, మధు, అనిల్, రచన, సిబ్బంది ఫరీద్, పవన్, బాబు, రాజు, దినేష్, రమ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు.

**కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి.**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.
ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగగా, అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: షబ్బీర్ అలీసభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,
మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు.కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, కరుణ, సహనం, సోదరభావం మార్గంలో సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని షబ్బీర్ అలీ అన్నారు.కులం, మతం, భాష, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో పెద్ద సంఖ్యలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వేను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్, మరియు మీలాద్ కమిటీ అధ్యక్షులు ష?యైబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రాజా, ముజహిద్ ఖాన్, పాప ఖాన్, జావీద్ ఖాన్, కయ్యుమ్, షబ్బీర్ రాజ్జాక్, జఫర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, సమీ, రియాజుదిన్, సఫ్దర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షైక్ మహబూబ్, పర్వేజ్, ఈసా,మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ పై నిర్వహించే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతి ఓటరు ఓటరు జాబితాను పరిశీలించి అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం, 27.08.2026న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలోని వివరాలను ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు.మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ సభల్లో చదివి వినిపిస్తారని తెలిపారు.ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొని నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు, పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని, అందువల్ల



27.08.2026న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నీలగిరి వార్త: :**

పట్టణంలోని 12వ వార్డులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. "సూపర్ సిక్స్" పథకాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు."ప్రజలే మన బలం.. ప్రజల సమస్యలే మన సమస్యలు. ప్రతి కుటుంబానికి అండగా నిలిచి నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం" అని అరవింద బాబు అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# డాక్టర్ బాలు కు "వాసవి నవరత్న అవార్డు"

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రక్తదాన సేవల్లో విశేష కృషి చేస్తున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ బాలుకు "వాసవి నవరత్న అవార్డు"ను ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త అందజేశారు.
డాక్టర్ బాలు 2007 సంవత్సరం నుంచి నిరంతరం రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ, తాను వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడంతో పాటు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం సుమారు 6,000 యూనిట్ల రక్తాన్ని అందజేశారు. అలాగే ఇప్పటివరకు 25 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేకమందికి సకాలంలో రక్తాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ విశిష్ట సేవలను గుర్తించిన వాసవి ఆర్ట్ థియేటర్స్ చైర్మన్ డాక్టర్ నీల శ్రీధర్ "వాసవి నవరత్న అవార్డు"ను ప్రకటించారు. ఈ అవార్డును ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త చేతుల మీదుగా డాక్టర్ బాలుకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ నీల శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, "2007 నుంచి రక్తదాన సేవలను కొనసాగిస్తున్నాను. ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు సకాలంలో రక్తాన్ని అందించగలగడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది" అని అన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కూడా రక్తదాన సేవలను విస్తృతంగా నిర్వహించి, సుమారు 100 యూనిట్ల ప్లాస్మా, 1,000 యూనిట్ల రక్తాన్ని సేకరించి బాధితులకు అందించినట్లు తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర సమయంలో రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు .ప్రత్యేకంగా తలసేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరమవుతుందని, వారి జీవితాంతం రక్తం అవసరమయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు మరింత విస్తృతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.రక్తదానం ఒక గొప్ప




మానవతా సేవ అని, ఒక వ్యక్తి చేసే రక్తదానం మరొకరి కుటుంబానికి ప్రాణాధారంగా మారుతుందని డాక్టర్ బాలు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని తెలిపారు.తన రక్తదాన సేవలకు సహకరిస్తున్న రక్తదాతలు, శ్రేయోభిలాషులు, వాసవి సంస్థ ప్రతినిధులు, సామాజిక సేవకులు మరియు మీడియా ప్రతినిధులకు డాక్టర్ బాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు."రక్తదానం చేద్దాం -- ప్రాణాలను కాపాడుదాం" అనే మానవతా సందేశంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాసు శేషమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన డాక్టర్ గోపిరెడ్డి

**నీలగిరి వార్త: :**

మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి మాతృమూర్తి కాసు శేషమ్మ పెద్దకర్మ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని కాసు శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధువును ఆశీర్వదించిన డాక్టర్ గోపిరెడ్డి

**నీలగిరి వార్త:**

హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నవులూరు రామకోటిరెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



# వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహించిన పలు వివాహ శుభకార్య కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అలాగే వధూవరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబు,జమీల్, సలీం,సేవాదళ్ జిల్లా యూత్ అధ్యక్షుడు, నర్సల్లా మహేష్,ఆబిద్, నిరంజన్,ఇమరోజ్,పండు శ్రీకాంత్,అరుణ్, మున్ను,శశి,రాహుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## హెచ్ఐవీపై అవగాహనతోనే నిర్మూలన సాధ్యం

**నీలగిరి వార్త: :**

హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్కే అమీన్ అన్నారు. బుధవారం ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకూడదని హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ సాగర్ సూచించారు. బాధితులకు ఏఆర్టీ వైద్యం, ప్రభుత్వ పథకాలు అందేలా సహకరించాలన్నారు.హెచ్ఐవీపై సందేహాలకు జాతీయ టోల్‌ఫ్రీ 1097ను సంప్రదించవచ్చని సీఎస్‌వో ఎస్.సాయి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రోజ్ మేరీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.





## నేడు విడుదలవుతున్న
# టాక్సిక్



టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.

## దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947




పేలవ ప్రదర్శనతో ఆకట్టులేకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం
## కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి.

ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.



## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుడుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.

యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

Cinema




Madness

# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్



ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిస్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్

